# 4వ పాఠము - పరిశుద్ధాత్మ

1. నా జీవితములో పరిశుద్ధాత్ముని కార్యములు మరియు అనుగ్రహించే ప్రతిఫలాలు ఏమైయున్నవి ?

ప్రభువైన యేసు క్రీస్తును నీ స్వంత రక్షకునిగా అంగీకరించిన దినముననే పరిశుద్ధాత్మ దేవుడు నీ శరీరములోపల నిత్య నివాసము యేర్పరచుకొనును. త్రిత్వమునందు ఈ మూడవ వ్యక్తిని గూర్చి ఎక్కువగా పొరబడుటయును దేవునితో గల క్రైస్తవుని యొక్క సంబంధమునందు మరుగుబడినదియునై యున్నది.

పరిశుద్ధాత్మ దేవుడెవరో ఆయన నీ జీవితము నందు ఎట్టి కార్యములు చేయునో తెలియచేయు ప్రాథమిక భావనను అనుగ్రహించుటయే ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము.

1. పరిశుద్ధాత్మ దేవుని నేనెక్కడ కన్గొందును ?

పరిశుద్ధాత్మ దేవుడు ఈ భూమిపై సంచారము చేయును. నీవు రక్షింపబడినట్లయిన నీ శరీరము లోపల ఉంటాడు. రక్షణపొందిన క్షణములో ఆయన లోన ప్రవేశించి నిత్య నివాసము యేర్పరచుకొనును. ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్ముని ఒకే రీతిగా కల్గియుందురు.

ఎ) 1 కొరింథీ 6 : 19-20 ఖచ్చితమైన పేరాయై ఉన్నది. యోహాను 14 : 17 గలతీ 4 : 6 ఎఫెసీ 2 : 22.

2. పరిశుద్ధాత్ముడు జరిగించు కార్యమేది ?

పరిశుద్ధాత్ముడు పాపమును ఒప్పించును. యోహాను 16 : 8-9.

1. తప్పిపోయిన వారిలో : రక్షణలోనికి తెచ్చుటకు వారిని వారి పాపముల నుండి ఒప్పింప చేయును.
2. రక్షింపబడిన వారిలో : పరిశుద్ధముగా నుంచుటకును మరియు క్రీస్తు కొరకెట్లు జీవించవలెనో తెలియచేయుటను వారిని తమ పాపములను ఒప్పింప చేయును.
3. నేరారోపణమరియు అపరాధముల మధ్యగల తేడాను నీవెరుగవలసి యున్నది.
   ఎ) నేరారోపణఅనగా చేసిన తప్పును దేవుడు చూపించుట. దాని ద్వారా నీవు సరిచేసికొనగలవు. యెషయా 1 : 18

బి) దేవుని ఆశీర్వాదములు పొందుటకు నీవు అనర్హుడవని సాతానుడు నిన్ను తరచుగా నిందించుటను దోషమందుము. ప్రకటన 12 : 10.

గమనిక : అపరాధము అన్ని వేళలా మంచిది కాదు. అది ఒకవేళ తప్పుచేయుట సహజ పరిస్థితియై ఉండవచ్చును. ఆరోగ్యకరమైన అపరాధము మృధువైన మనస్సాక్షి యొక్క ఫలితమై ఉండవచ్చును. చెడ్డ అపరాధము సాతానుడు మనలను ఓడించుటకు ఉపయోగించెడిది.

4. పరిశుద్ధాత్మ సృష్టిస్తాడు మరియు తిరిగి ప్రత్యుత్పత్తి గావిస్తాడు.

ఎ) పరిశుద్ధాత్ముడు సృష్టి నిర్మాణము నందు చురుకుగా నుండెను. ఆది. 1:2 యోబు 33:4.

బి) యేసు క్రీస్తునందు నీవు నూతన సృష్టి (ప్రత్యుత్పత్తి, నూతనపరచబడుట) పరిశుద్ధాత్ముని ద్వారా తిరిగి జన్మింపబడితివి. యోహాను 3 : 3-8.

సి) ఒకసారి నీవు రక్షింపబడినట్లయిన పరిశుద్ధాత్ముని చేత ముద్రింపబడితివి.
ఎఫెసీ 1:13-14 4:30.

డి) పరిశుద్ధాత్ముడు నీ రక్షణను గూర్చి సాక్ష్యము కల్గి ఉంటాడు.
1 యోహాను 4:13 రోమా 8:16.

ఇ) పరిశుద్ధాత్మ దేవుడు నీకు బైబిలును బోధించును.
యోహాను 14:26 16:13-15 1 కొరింథీ 2:9,10.

ఎఫ్) పరిశుద్ధాత్ముడు నీ కొరకై ప్రార్థనయందు విజ్ఞాపన చేయును. రోమా 8 : 26-27.

జి) పరిశుద్ధాత్మ అవసరతలో నీకు ఆదరణకల్గించును.
యోహాను 14:15-18 2 కొరింథీ 1:3-4 2 తిమోతి 1 : 7.

హెచ్) పరిశుద్ధాత్ముడు నీవు దేవుని సేవించుటకు శక్తి, బలమును ఇచ్చును.
జెకర్యా 4:6 ఎఫెసీ 3:16 2 కొరింథీ 4:7.

3. నా జీవితమునందు పరిశుద్ధాత్మ వల్ల కలుగు ఫలమేమి ?

ఎ) నీ జీవితమును ఆయనకు అప్పగించి ఆయన శక్తియందు నీవు ప్రయాణించిన పరిశుద్ధాత్మ దేవుడు

నీయందు సద్గుణలక్షణములను పుట్టించును. ఈ సద్గుణలక్షణములనే ఏక వచన రూపములో ఆత్మీయ ఫలము (గలతీ 5:22-23) పిలచెదము. పరిశుద్ధాత్మతో సమీప సంబంధమును కల్గియుండుట ద్వారా ఇవన్నియు ఒకే సమయములో (ఏక కాలములో) ఉత్పత్తియగును.

బి) ఆత్మీయ ఫలమేదనగా: 1) ప్రేమ, 2) సంతోషము, 3) సమాధానము, 4) దీర్ఘశాంతము, 5) దయాళుత్వము, 6) మంచితనము, 7) విశ్వాసము, 8) సాత్వికము, 9) ఆశానిగ్రహము.

ప్రాథమిక ప్రశ్నలు :

1. అత్మతో నింపబడుట అనగా నేమి ? నేను దానినెట్లు పొందగలను ?

2. ఎఫెసీ 5:18-19 మరియు కొలస్సై. 3:16 పోల్చినట్లయిన నీ జీవితమును దేవుని వాక్యము నందుంచుట ద్వారాను మరియు ఆ వాక్యము నీ హృదయమునందు నివసించుట ద్వారాను ఆత్మ నింపబడుట ద్వారా కలిగెడి ఫలితములనే పొందగలవు. దేవుని వాక్యము చేత నీ మనస్సునెంత ఎక్కువగా నింపుకుంటావో పరిశుద్ధాత్మతో నీవు అట్టి అధికమైన సమీప సంబంధమును కల్గియుండగలవు.

3. అత్మయందు నడువుము. తిన్నగా, నేరుగా స్వాభావికమైన ఎదుగుదలతో – గలతీ 5 : 16-18, 25 రోమా 8 : 1.

4. మనస్ఫూర్తితోను క్రమముగాను ఆయనకు లోబడి యుండునట్లు నీ జీవితమును దేవుడు తన స్వాధీనమందుంచుకొనుటకు అవకాశమిమ్ము. ఎఫెసీ 4:30.
అత్మను నింపుకొనుడు యనుటలో అధిక పరిశుద్ధాత్మను పొందుకొనుట కాదు. రక్షణసమయములో పరిశుద్ధాత్మ దేవుని సంపూర్ణముగా నీవు పొందుకొనియున్నావు.
సహనము కల్గియుండుము. పట్టుదల, నిలకడగా పరిశుద్ధాత్మచే స్వాధీన పరచబడుట, రాత్రికి రాత్రే సంభవించదు. ఆత్మీయ ఎదుగుదల జీవిత కాలపు విధానమై యున్నది.

## 4వ పాఠము – పరిశుద్ధాత్మ

### ప్రశ్నావళి

1. పరిశుద్ధాత్మను నీవెచ్చట కన్గొందువు ?
2. నీ జవాబును దృఢపరచుకొనుటకు మూడు వాక్యములను బైబిలు నుండి తెలియ చేయుము.
   1.
   2.
   3.

3. పరిశుద్ధాత్మ దేవుడు ఏ సమయమునందు విశ్వాస జీవితములోనికి ప్రవేశించును ?

4. తప్పిపోయిన వారిని ఎందులకు పరిశుద్ధాత్ముడు ఒప్పింప చేయును ?

5. క్రైస్తవుని వాని పాపము నుండి ఎందులకు ఒప్పింప చేయును ?

5. క్రైస్తవుని జీవితములో పరిశుద్ధాత్మ చేయు ఏడు ఇతర కార్యములను తెలుపు మార్గముల జాబితాను ఈ క్రింద తెల్పుము.

ఎ)

బి)

సి)

డి)

ఇ)

ఎఫ్)

జి)

6. నీ జీవితమునందలి పరిశుద్ధాత్మ యొక్క ఫలితమేది ?

7. గలతీ 5 : 22-23 మన నిమిత్తమై జాబితా ---------------- యొక్క ఫలమును గూర్చి తెలియ చేయుచున్నది. క్రైస్తవుని యందు ఈ గుణములు --------------------------- వలనను --------------------------- తోను కల్గుచున్నవి.

8. క్రైస్తవుడు పరిశుద్ధాత్మ చేత నింపబడుటకు ---------------------------------- నేర్చుకొనుటకును, జీవించుటకును, సమయమును వెచ్చించవలసి యున్నది.

9. తప్పొప్పులను గుర్తించుము :

ఎ) దినము నుండి దినమునకు దేవుని అధికమైన పరిశుద్ధాత్మను నేను పొందుకొనవలసి యున్నది.

బి) ఆత్మీయ ఎదుగుదలకు పరిశుద్ధాత్మ చేత నడిపించబడుట జీవిత పర్యంతపు విధానము.

సి) రోమా 8 : 1 నీవు శరీరానుసారముగా నడచుకొనవలెను.

డి) యోహాను 16 : 13 పరిశుద్ధాత్మ మనలను సర్వ సత్యములోనికి నడిపించును.

ఇ) రోమా 8 : 26–27 పరిశుద్ధాత్మ ప్రార్థనయందు మన పక్షముగా దేవునిని విజ్ఞాపన చేయును.

ఎఫ్) ఈ పాఠము యొక్క ప్రధాన ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

ఈ పేజీ వెనుక వైపున కంఠత వాక్యములు వ్రాయుము.

1 కొరింథీ. 6 : 19–20 గలతీ 5 : 22–23 గలతీ 5 : 16.

నేడు అనేక సంఘములందు కొన్ని ప్రఖ్యాతి చెందిన బోధనలు :

- రక్షణసమయమునందు ఒక క్రైస్తవుడు సంపూర్ణ పరిశుద్ధాత్మను పొందుకొన నేరడు.
- పాపము చేసినట్లయితే పరిశుద్ధాత్మ నిన్ను విడచి పెట్టి వెళ్ళిపోవును.
- కొంత మంది వ్యక్తులందు పరిశుద్ధాత్మ నింపుదల పరిమితి కల్గియుండును. అందును బట్టి సగటు క్రైస్తవుని కది అందుబాటుగా నుండదు.
- ఈ పాఠమునందు నేర్పించబడిన బైబిలు సూత్రములు అసత్యములని నీవర్థము చేసుకొనవలసి యున్నది. ఎందునిమిత్తమై అవి అసత్యములు ?

ఈ పాఠమునందు గాని మరియే అంశము నందైె నను ఏవేని ప్రశ్నలు,
సంశయములున్నట్లయిన ఇచ్చట వాటిని వ్రాయుము.